

మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం
PND 24NEWS
బుధవారం 4 నవంబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి





-ఎస్ఇ,పి, యాదగిరి

-ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

భానుపురి /సూర్యాపేట టౌన్

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపేందుకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించామని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ పి, యాదగిరి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదు ను నమోదు చేసు కుని నేరుగా ఫిర్యాదు దారునికి సమాధానం తెలియ జేస్తామని అన్నారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావం దృష్ట్యా విద్యుత్ ఎంతో విలువైందని ప్రతి ఒక్కరు విద్యుత్ ను పొదుపు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, విద్యుత్‌ను దుర్వినియోగం చేయవద్దని సూచించారు. ప్రభుత్వ సహ కారంతో నాణ్యమైన విద్యుత్‌ను వినియోగ దారులకు అందించేందుకు నిరం తరం అందు బాటులో ఉండి సరఫరా చేస్తామని తెలిపారు. పలు వురు వినియోగ దారులు పాల్గొని కొత్తగా ట్రాన్స్ఫార్మర్ లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, గృహాల్లో సమస్య ఉందని ఫిర్యాదులు అందజేశారని, సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు. కార్య క్రమంలో డివిజన్ టెక్నికల్ ఇంజనీర్ ఆపరేషన్ సూర్యాపేట అధికారి వెంకటకృష్ణ, ఎస్ ఏఓ సత్యనారాయణ, ఏడిఇ శ్రీనివాస్, ఎ ఇలు, లైన్ మెన్ లు,సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

ఓడినా.. జీవితంలో ఓడిపోలేదు

-బిగ్‌బాస్ నుంచి సూర్యాపేటకు వచ్చిన ఝాన్సీకి అభిమానుల ఘన స్వాగతం

భానుపురి/సూర్యాపేట టౌన్



బిగ్‌బాస్ కార్యక్రమంలో ఎనిమిది వారాల పాటు కొనసాగి ఎలిమినేట్ అయిన ఝాన్సీ సూర్యాపేటకు చేరుకోగా పట్టణ ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ.. బిగ్‌బాస్ అగ్నిపరీక్షలో లక్షలాది మందిలో తనను ఎంపిక చేశారంటే అది అభిమానులు తనపై చూపిన ఆదరాభిమానాలేనని అన్నారు. ఎనిమిది వారాల పాటు తనకు మద్దతుగా నిలిచి, ఆదరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిగ్‌బాస్ నుంచి ఎలిమినేట్ అయినప్పటికీ జీవితంలో మాత్రం తాను ఓడిపోలేదని, అభిమానుల ప్రేమాభిమానాలే తనకు కొండంత బలమని పేర్కొన్నారు. సూర్యాపేటలో భాను, శ్రీకాంత్ అందించిన మద్దతు, సహకారం ఎంతో ప్రత్యేకమని, వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రమేష్, సైదులు, హేమలతతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

-నవంబర్ 10 న కలెక్టరేట్ ఎదుట ధర్నా .....

-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపు..

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఎల్లావుల రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు కొన్ని మండలాలనే ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని కానీ జిల్లాలో ఉన్న అన్ని మండలాలతో పాటు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నవంబర్ 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు పంటలు చేతికొచ్చే సమయానికే తుఫాను వల్ల పంట చేతికి రాకుండా రైతులకు నష్టం కలిగించేలా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి కరువు జిల్లాలకు నిధులను తక్షణం అందించాలని నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి వరికి 30 వేల రూపాయలు, వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించి రాబోయే రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలుగా పెంచి రోజుకు కూలి 600 రూపాయలు చొప్పున పెంచి పనులు కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90% నిధులు కేంద్ర ప్రభుత్వం మందులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కృత్రిమ బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని బియ్యం ధరను అదుపులో ఉంచాలని కరువు సమయంలో అధిక ధరలను నియంత్రించాలని తెలిపారు. పశు సామాగ్రిని సరఫరా చేయాలని రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని రైతు రుణమాఫీ చేయాలని రైతులకు అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు.



పి వై ఎల్ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

-నల్గొండ నాగయ్య, డి రవి PYL సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

భానుపురి/సూర్యాపేట

నూతనకల్ మండల కేంద్రంలో ఈ నెల 13న జరుగు పి వై ఎల్ సూర్యాపేట జిల్లా 9వ మహాసభను జయప్రదం చేయాలని పి వై ఎల్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నలగొండ నాగయ్య, డి రవి పిలుపునిచ్చారు. స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం నల్గొండ నాగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఉద్యమాన్ని సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణ, దేశంలో, రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఈ మహాసభలో చర్చించడం జరిగింది. నిరుద్యోగ సమస్య, ఉద్యోగ, ఉపాధి సమస్యలు, గంజాయి, డ్రగ్స్, మద్యం, అనేక రకాల యువత ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 13న నూతనకల్ మండల కేంద్రంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా మహా సభలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ మహా సభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నిరు ద్యోగం, వైద్య రంగం, యువ కులు ఎదు ర్కొంటున్న సమ స్యలపై ప్రగతిశీల యువ జన సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందని వారన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంలో అవలంబిస్తున్న ప్రజా నిరుద్యోగ వ్యతిరేక సమస్యలపై గళమెతి ఉద్యమించిందని, విద్యా రంగంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మతతత్వ విధానాలను వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం జిల్లా మహా సభలను నిర్వహించుకోబోతుందని తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని నిరుద్యోగం, యువజన రంగం, వైద్య రంగంలో వస్తున్న సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయడం కోసం మరిన్ని ప్రణాళికలు రూపొందించుకోబోతుందని తెలిపారు. ఈ మహాసభలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పి వై ఎల్ నాయకులు బండి రవి, పొన్నం బ్రహ్మం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

మురసు తుఫాన్ ప్రభావంతో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్లలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అధికారుల సూచనలను అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజు, డిపిఓ యాదగిరి, డిఎస్ఓ మోహనబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



కాలం

భానుపురి

గాయాలకు మందు పూసే వైద్యుడు కాలం,
గర్వానికి గీత గీసే గురువు కాలం!
నిన్నటి కన్నీటిని నేటి నవ్వుగా మార్చేది,
జీవితపు పుటలపై కొత్త అర్థం రాసేది కాలం!
రాజుల రాజ్యాలనే రేణువులుగా మార్చింది,
సామాన్యుల సాహసానికి సాక్ష్యమైంది కాలం!
అహంకారం ఎత్తైన గోపురం నిర్మించినా,
వినయానికి విలువ నేర్పే పాఠశాల కాలం!
నిన్ను నీవు తెలుసుకునే ప్రయాణం సాగించు,
నీ జీవితపు నిజమైన గమ్యాన్ని చూపేది కాలం!

కె.ఎస్.అన్నపూర్ణాదేవి
తెలుగు అధ్యాపకురాలు
ఎన్. కె. ఆర్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
రాజమహేంద్రవరం

దిశను మార్చే సూత్రం

భానుపురి

మారడం, మార్చడం – చిన్న తేడానే, కానీ జీవితాన్ని మార్చే పెద్ద సూత్రం,
అన్నీ మారాలని ఆశపడతాం, మనం మారాలని మర్చిపోతాం.
ఖర్చు తగ్గాలంటే అలవాటు, పొదుపు పెరగాలంటే ప్రాధాన్యత మారాలి,
ఆదాయం పెరగాలంటే నైపుణ్యం, అప్పు తీరాలంటే నిర్ణయం మారాలి.
చేతిలో లేని దాని కోసం శక్తిని వృథా చేస్తాం,
చేతిలో ఉన్న మనల్ని మార్చుకోవడం మానేస్తాం.
మనం మారితే అలవాట్లు, అలవాట్లు మారితే నిర్ణయాలు మారతాయి,
నిర్ణయాలు మారితే ఫలితాలే కొత్తగా మారతాయి.
"నా జీవితంలో ఏం మారాలి?" అని కాదు, నేను ఏం మార్చుకోవాలి అని అడుగు,
పెద్ద మార్పు అక్కర్లేదు, చిన్న మార్పు చాలు – నీ దిశ మారడానికి.

విరచితం:
ఆరిశెట్టి రేవతి గుప్తా
పార్వతీపురం మన్యం జిల్లా

క్రీడా ప్రతిభకు ప్రోత్సాహకం పల్లవికి ఆర్థిక సాయం



భానుపురి /సూర్యాపేట

అండర్ 17 ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా కేంద్రం కుడకుడకు చెందిన మనిమిద్దె రామకృష్ణ-రమాదేవి కూతురు పల్లవి జడ్పీహెచ్ఎస్ కుడకుడలో చదువుతూ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి వీరభద్రస్వామి దేవాలయం వద్ద జరిగిన సమావేశంలో క్రీడాకారిణి పల్లవికి శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 50 వేల నగదును అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న పల్లవిని ప్రోత్సహించేందుకు తమ వంతు గా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ క్రీడల్లో రాణించి సూర్యాపేటకు పేరు తీసుకురావా లని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఊర రామ్మూర్తి-గాయత్రి యాదవ్ లు రూ. 10 వేలు, బీసీ సంఘం నాయకులు వట్టె జానయ్య యాదవ్ రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్య క్రమంలో సభ్యులు మర్యాద సైదులు, పోలెబో యిన నర్సయ్య యాదవ్, సుంకరబోయినశ్రీనివాస్‌యాదవ్,బయ్య నారాయణ, సుంకరబోయినరాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

వర్షం కురిసినా ప్రజాభద్రతలో వెనకడుగు వేయం

భానుపురి /సూర్యాపేట

మురుసు తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ సూర్యాపేట జిల్లా పోలీసులు ప్రజాభద్రత విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. వర్షం, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా రహదారులపై విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. వర్షం కురిసినా.. వాతావరణం ఎలా ఉన్నా.. ప్రజల రక్షణే మా బాధ్యత.. ప్రజాభద్రతే మా ప్రథమ కర్తవ్యం అనే సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు, భద్రతా తనిఖీలు చేపడుతున్నారు. తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, కూడళ్లు, సరిహద్దు ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు,



వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నేరస్తులు, అనుమానిత వ్యక్తుల సంచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోకి అక్రమ వస్తువులు, నిషేధిత పదార్థాలు ప్రవేశించకుండా తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అదేవిధంగా వర్షాల కారణంగా రహదారులు జారు డుగా మారడం, రహదారులపై నీరు నిలవడం, వాహనాల నియంత్రణ కోల్పోవడం వంటి పరిస్థితుల నేప థ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పి స్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీక రిస్తున్నారు.

ప్రజలకు పోలీసుల భరోసా

ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు రక్షణగా ఉంటుందని పోలీసులు భరోసా కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థి తుల్లో ప్రజలు డయల్ 112కు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ప్రకృతి ప్రతికూలించినా.. ప్రజల రక్షణ విషయంలో పోలీసులు వెనకడుగు వేయరనే సందేశాన్ని వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చాటిచెబుతున్నారు.

పంచభూతాల పరవశం... కాలేదు నువ్వు నావశం!"

భానుపురి

ఎగసే కెరటాలు ఒకటే ఊపుగా,
నీ సుతిమెత్తని పాదాలను తాకాలని ఉర్రూతలూగుతుంటే...

సముద్రపు ఇసుక రేణువులు మాత్రం, దొరికిందే అదునుగా నీ పాదాలను వదలక తృష్ణ తీర్చుకుంటుంటే...

సముద్రపు అలలను దాటుకుని వచ్చి, ఆ చల్లగాలి మెల్లగా నీ బుగ్గలను నిమురుతుంటే...

ఆ సూర్యుడు మాత్రం సముద్రం లోనుండి పైకి లేచి వచ్చి, నిన్ను వెచ్చబరిచి...
తన కోరికను నీకు పట్టిన స్వేదం రూపంలో తీర్చుకున్నాడు!

పైన నిలిచి ఇదంతా చూస్తున్న ఆకాశం మాత్రం, నిన్నేమీ చేయలేక...
ఒడ్డున కూర్చుని బఠానీలు తింటున్న నన్ను చూసి వెక్కిరిస్తోంది...

--గోపాల్ ఉప్పల (కలంధార్)

నది తన దాహాన్ని దాచుకుంది

భానుపురి

నది తన దాహాన్ని సముద్రంలో దాచుకుంది,
తన ప్రయాణపు అలసటను అలలలో కలిపేసుకుంది!
తీరమంతా తన కథను రాళ్లపై రాసుకుంది,
చదివే మనసు లేదని మౌనంగా చెరిగిపోయింది!
ఎడారికి వర్షమిచ్చి మేఘం దూరమైపోయింది,
దానం చేసిన హృదయానికి గుర్తింపు కరువయ్యింది!
వృక్షం తన నీడను అందరికీ పంచుకుంది,
తన కింద పెరిగిన తీగే దానిని కప్పేసుకుంది!
జీవితం నేర్పిన పాఠం ఒక్కటే చివరికి,
ఎదుటివారికి వెలుగిస్తూ నిన్ను నీవు మరచిపోకు!

కె.ఎస్.అన్నపూర్ణాదేవి
తెలుగు అధ్యాపకురాలు
ఎస్. కె. ఆర్.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
రాజమహేంద్రవరం.

మూడు రోజుల్లో పట్టభద్రుల ఓటు నమోదు పూర్తి చేయాలి

-పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దిశానిర్దేశం

భానుపురి నవంబర్ 3 మిర్యాలగూడ:

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంపై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సమావేశంలో వీడియో కాల్ ద్వారా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను మరో మూడు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

టీఎస్ యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నర్రా మోహన్ రెడ్డి, గేర నరసింహ

కట్టంగూర్, నవంబర్ 3 :

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్. నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సంఘం ఏడవ మహా సభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్ సోమయ్య ఎన్నికల అధికారిగా మరో రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం పరిశీలకులు వ్యవహరించినారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నర్రా శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బడుగు అరుణ, వడిత్య రాజు, ప్రధాన కార్యదర్శిగా గేర నర్సింహ్మ, కోశాధికారిగా నలపరాజు వెంకన్న, కార్యదర్శులుగా మోర్తాల శ్రీనివాస్ రెడ్డి,జాల అరుణ, రాచమల్ల రమాదేవి, అడావత్ చిన్న వెంకన్న, కోట్ల యాదగిరి, గంటెల వెంకటయ్య, కోమర్రాజు



సైదులు, తాటిపాముల నర్సింహమూర్తి, సభావాత్ భాను ప్రకాష్, గండమల్ల రామారావు,కోడిరెక్క.జయరాజు,పుట్ట. రాములు , జింకల సత్యనారాయణ, జి. యాదమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా పగిళ్ళ సైదులు, సభ్యులుగాపల్లా మధుసూదన్ రెడ్డి,కోదాటి మధుసూదన్, రాగి రాకేష్ కుమార్, ఎల్ హరి లను ఎన్నుకున్నారు. అనంతరం వివిధ కమిటీలను ప్రకటించారు. వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్స్ పత్రిక కన్వీనర్‌గా కె రమణ, మహిళా కమిటీ కన్వీనర్ గా చింతమల్ల వరలక్ష్మి, అకాడమిక్ కన్వీనర్ గా మద్దెల ప్రసాద్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా గిరి యాదయ్య, క్రీడా కమిటీ కన్వీనర్ గా బెడదూరి సురేందర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గా ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ గా పి జయసాగర్, ప్రచురణల కమిటీ కన్వీనర్ గా పుట్టల శ్యామ్ కుమార్, ఎస్టిఎఫ్ఐ మహిళా కన్వీనర్ గా గుండా వేదశ్రీ లను ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆదిమూలం వెంకట్, రాష్ట్ర కార్యదర్శులు పెరు మాళ్ళ వెంకటేశం మరియు ఎన్ సోమయ్య నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి రాబోయే కాలంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం రాజీ లేని పోరాటం చేస్తూ సంఘం అభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తామని అన్నారు.